Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
## రాయలసీమ జిల్లాలు
ఆదివారం | 7 జూలై 2024 | పేజీలు 8

## అందరి సహకారంతో.. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

### -నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శివశంకర్ లోతేటి



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయ సహకారంతో, జిల్లా ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఈరోజు జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఆయన.. కలెక్టర్ ఛాంబర్‌లో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా ఉదయం 11 గంటల సమయంలో వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశ యాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో కలెక్టర్గా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో

మిగతా 2లో

### రైల్వేలోనే సూపర్ హిస్టరీ...
### భలే భలే లంచావతారం

## సీబీఐకి అడ్డంగా దొరికిన గుంతకల్లు డీఆర్ఎం

### -రూ.120 కోట్ల పనిలో కమీషన్ పేచీ




**అనంతపురం ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం) :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో తొలిసారిగా ఓ అత్యున్నత అధికారిని సీబీఐ అరెస్టు చేసింది. లంచం తీసుకొని అవినీతికి పాల్పడిన డీఆర్ఎంతోపాటు ఉన్నత అధికారులను అరెస్ట్ చేశారు. రైల్వే డివిజన్ చరిత్రలో ఒక డివిజనల్ రైల్వే మేనేజర్ లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికి పోవటంతో రైల్వే ఉద్యోగులు ముక్కున వేలేసుకున్నారు. వివరాల్లో వెళితే..గుంతకల్లు రైల్వే డివిజన్ కార్యాలయంలో సీబీఐ సోదాలు మూడురోజులుగా మాటువేశారు. ఎట్టకేలకు కాంట్రాక్టర్ల నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా డీఎఫ్ఎం , ప్రదీప్ బాబు, ఓ ఎస్ బాలాజీ సహా సీనియర్ అసిస్టెంట్లులతో సంబంధం ఉన్న డీఆర్ఎం వినీత్ సింగ్ లను అరెస్ట్ చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు వద్ద కాంట్రాక్టర్లు సత్యనారాయణ, రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు

మిగతా 2లో

### రోడ్డు ప్రమాదాల నివారణకు

# ప్రత్యేక చర్యలు

### -రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**అన్నమయ్య సూర్య వాస్తవం:** వాహనదారులు అతివేగంగా ప్రయాణించి ప్రాణాలకు హాని తెచ్చుకోరాదని రాష్ట్ర రవాణా మరియు యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప రాయచోటి రహదారిలోని రామాపురం మండలం, చిట్లూరు గ్రామ సమీపంలో కారు, ట్యాంకర్ ఢీకొని జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కడప చిత్తూరు జాతీయ రహదారిలో వాహనదారులు అతివేగంగా ప్రయాణించడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించి తమ ప్రాణాలకు హాని తెచ్చుకోరాదన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రాణం ఎంతో

మిగతా 2లో

## కష్టపడి పని చేసిన వారికే నామినేటెడ్ పదవులు

### -సొంత గ్రామంలో కూడ పార్టీని గెలిపించనివారు పార్టీకి అవసరమా?
### -ప్రెస్ మీట్‌లలో కోతలు కోస్తున్న బడా నాయకుడు

**రాజంపేట డివిజన్ ప్రతినిధి, సూర్య వాస్తవం:** రాజంపేట నియోజకవర్గం లో జరి గిన సార్వత్రిక ఎన్నికల్లో క ఏ నాయ కులు ఎలా పనిచేశారన్న విషయంపై క్యాడర్ నుంచే అభిప్రాయ సేకరణ జరపాలని టీడీపీ అధిష్టానం నిర్ణయించింది. పార్టీ నేతలకు పదవులు ఇచ్చే ముందు ఇటీవలి ఎన్నికల్లో వారి పనితీరు ఎలా ఉందో క్యాడర్ అభిప్రాయాలు తెలుసుకోను న్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత పార్టీ అభ్యర్థుల నుంచి సవివర నివేదికలు తెప్పించారు. ప్రత్యేకించి గ్రామ, యూనిట్, క్లస్టర్, మండల స్థాయి నాయకు లకు సంబంధించి ఎవరు బాగా పనిచేశారు? ఎవరు పనిచేయలేదు? బూత్ లు వారిగా ఏపార్టీకి ఎన్నిఓట్లు వచ్చాయి నాయకులు గా ఉన్న గ్రామాలలో మండలం లో ఎన్ని ఓట్లు వచ్చాయి అనే కీలక విషయాలను ఈ నివేది కల ద్వారా సేకరించారు. దీంతోపాటు ఇతరత్రా వివిధ మార్గాల ద్వారా మరికొంత సమాచారం కూడాపార్టీ అధిష్టానంకి చేరవేయడం జరిగింది రాజంపేట నియోజకవర్గం లో ఉండే ఒక బడా నాయకుని సొంత గ్రామం లోనే వైసిపి పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చాయి సొంత మండలం లో కూడ మెజారిటీ రాలేదు ఇతను 4నియోజకవర్గాలు తానే గెలిపించాను అన్ని ప్రెస్ మీట్లు పెట్టి కోతలు కోస్తునాదని ప్రజలు అనుకుంటునారు ఉట్టికి ఎగరలేని అమే స్వర్గం కి ఎగిరింది అంట అనే సామెత గా ఉంది ఇతని వ్యవహారం ఈ లాంటి నాయకులనామినేటెడ్ పదవులు కోసం అమరావతి చుట్టూ చక్కర్లు కొట్టిన ఇతని జాతకం అంత అధిష్టానం దగ్గర ఉంది ఎవరికి పదవులు ఇవ్వాలో క్యాడర్ నుంచి తీసు కునే అభిప్రాయ సేకరణ ద్వారా సరిపోల్చుకోవాలని నిర్ణయించారు. పార్టీ సభ్యులుగా నమోదైన వారి ఫోన్లకు గూగుల్ ఫారాల ద్వారా కేంద్ర కార్యాలయం నుంచి కొంత సమాచారం పంపిస్తున్నారు. వారి ప్రాంతంలో ఇటీవలి

మిగతా 2లో

## విద్యార్థులతో సెల్ఫీ దిగిన మాజీ సీఎం జగన్



వివరాలు 2లో

## అందరి సహకారంతో.. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం



**(మొదటి పేజీ తరువాయి)**నడిపి స్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం పలువురు జిల్లా అధికారులు, ప్రముఖులు, పాత్రికేయులు, పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికి జిల్లా కలెక్టర్ కు తమ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్, పలు వురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**విలువైనదని, రోడ్డు ప్రమాదాల మూలంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా ఇకనుంచి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు.ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలను నడపడం చాలా ప్రమాదకరమని అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు.జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు.కడప-రాయచోటి ఘాట్లో సొరంగ మార్గం కడప-రాయచోటి ఘాట్ రోడ్డు నందు త్వరలో సొరంగం తవ్వి నాలుగు వరుసల రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించి ఈ ప్రాంతవాసుల చిరకాల కలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. సొరంగ మార్గం ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. రాబోయే రోజులలో వాహనదారుల సమస్యలను పూర్తిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు.



## విద్యార్థులతో సెల్ఫీ దిగిన మాజీ సీఎం జగన్


**వేముల సూర్య వాస్తవం:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం పులివెందుల పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా నేడు వేముల మండలంలోని దుగ్గినవారిపల్లి సమీపంలోని ఓ పాఠశాల విద్యార్థులతో జగన్ రెడ్డి సెల్ఫీ దిగారు. అనంతరం విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ పులివెందులకు వెళ్లారు.

## కష్టపడి పని చేసిన వారికే నామినేటెడ్ పదవులు

**(మొదటి పేజీ తరువాయి)**ఎన్నికల్లో బాగా పనిచేసినట్లు తమ వద్ద ఉన్న నాయకుల పేర్లు అందులో సూ చి స్తున్నారు. వీటిలో బాగా పనిచేసిన నాయకుడిని గుర్తించాలని సూచిస్తున్నారు. ఇతర నాయకుల పేర్లు అనే కాలం కింద మిగిలిన నాయకుల పేర్లు రాయా లని పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా పార్టీ భ్యులకు ఈ సమాచారం పంపిస్తున్నారు. ప్రతిస్పం దన బాగానే ఉందని, సభ్యుల్లో అనేక అనేక మంది పారాలు నింపి పంపిస్తున్నారని విశ్వాస నియవర్గాల ద్వారా సమాచారం తెలుస్తుంది నామినేటెడ్ పద వుల భర్తీలో ఇప్పటిదాకా నాయకుల సిఫారసులకే ప్రాధాన్యం ఉంటోంది. ఇకపై దాంతోపాటు పార్టీ సభ్యుల ఫీడ్ బ్యాక్ కూడా కీలక పాత్ర వహించబో తోంది. అని సమాచారం అందు తుంది.దీనిని బట్టి రాజంపేట నియోజకవర్గం లో ఎవరికి పదవులు వస్తాయో వేచి చూదాము.

## సీబీఐకి అడ్డంగా దొరికిన గుంతకల్లు డీఆర్ఎం

**(మొదటి పేజీ తరువాయి)**రూ. 120 కోట్ల వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ కాంట్రాక్టు పర్సంటేజీలను అడగడంతో కాంట్రాక్టర్లకు అధికారులతో ఆరు నెలల కిందట గొడవ జరిగింది. ఆర్థిక విభాగంలో పని చేస్తున్న సీనియర్ డివిజన్ ఫైనాన్స్ మేనేజర్ (డీఎఫ్ఎం) ప్రదీప్‌బాబు సహా మరికొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడంతో సీబీఐ అధికారులు గత మూడు రోజుల నుంచి గుంతకల్లులో మకాం వేశారు. కదిరి ప్రాంతంలో రైల్వే పనులను కాంట్రాక్టర్లకు వర్క్ ఆర్డర్లు ఇచ్చేందుకు ప్రదీప్‌బాబుతో పాటు కొందరు సిబ్బంది డబ్బును డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు ప్రణాళిక బద్ధంగా మూడు రోజులు కిందట మకాం వేశారు. ఈ దాడుల్లో మొదట ఓఎస్ బాలాజీకి రూ. 5 లక్షల నగదు సంచి ఇస్తుండగా సీబీఐ అధికారులు పట్టుకున్నారు. తర్వాత ఫోన్ ట్యాపింగ్ తో సంభాషణ ఆధారంగా మిగిలిన డీఎఫ్ ఎం, డి ఆర్ఎం, ఓ ఎస్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కాంట్రాక్టర్ ను అరెస్ట్ చేశారు. అదే విధంగా గుంతకల్లు రైల్వే డీఆర్ఎం వినీత్‌సింగ్ నివాసంలోనూ , ఆయన కార్యాలయంపై సీబీఐ అధికారులు దాడి చేశారు... ఆయన తో పాటు డీఎఫ్ఎం ప్రదీప్ బాబు, రైల్వే ఉద్యోగులు రాజు, ప్రసాద్, బాలాజీల ఇంటిపై కూడా సిబిఐ అధికారులు గత మూడు రోజులుగా సోదాలు చేపట్టగా అవి నేటితో ముగిశాయి.. ఈ సోదాలలో భారీగా బంగారం, నగదు పట్టుబడింది. దీంతో మొత్తం 8 మంది సిబ్బందిని సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం నిందితులను గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సికింద్రాబాద్ లో డిఇఎన్ కోఆర్డినేషన్ అక్కిరెడ్డి ని అరెస్టు చేశారు. గతంలో ఇక్కడ ఈయన పనిచేసి బదిలీపై సికింద్రాబాద్ వెళ్లారు ఈ కాంట్రాక్ట్ పనుల్లో ఈయన ప్రమేయం ఉందని నిర్ధారించిన సీబీఐ అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించింది.



Date: 06.07.2024

To,

The ADRM,
SCR Guntakal Division, Guntakal, Dist Anantpur AP

Sub: Investigation of Rc2182024A0013 of CBI AC-III, New Delhi

It is informed that, in connection with the investigation of aforesaid case of CBI AC-III, New Delhi registered U/s 61(2)-BNS and Section 7, 8, 9, 10 and 12 of the Prevention of Corruption Act, 1988 (As amended in 2018) on 04.07.2024, following railway officers are arrested by CBI on 05.07.2024

Details of the personal arrested:

(i) Shri Vineet Singh, IRSME, Divisional Railway Manager (DRM), South Central Railway, Guntakal Division ( Arrested at 1800 hrs of 05.07.2024)

(ii) Shri Kunda Pradeep Babu, IRAS, Sr. Divisional Finance Manager (Sr. DFM), South Central Railways, Guntakal Division, ( Arrested at 2340 hrs of 05.07.2024)

(iii) Shri U. Akki Reddy, the then Sr. Divisional Engineer (Sr. DEN) Co-ordination, South Central Railways, Guntakal Division, now transferred as Dy. CEN Track, South Central Railways, Secunderabad, ( Arrested at 1700 hrs of 05.07.2024)

(iv) Shri M. Balaji, Office Superintendent, Engineering Section, South Central Railways, Guntakal Division. ( Arrested at 23 20 hrs of 05.07.2024)

(v) Shri D.Lakshmi Pathi Raju, Account Assistant, Gati Shakti Office in office of Chief Project Manger, SCR, Gutankal. ( Arrested at 2324 hrs of 05.07.2024)

This is for information and necessary action at your end please.

Yours faithfully,

06/07/24

JAI KUMAR BHARTIYA
DySP, CBI, AC-III New Delhi
Camp at Guntakal

# 8నుంచి ఉచిత ఇసుక పంపిణీ

**- ఇందుకోసం అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలి**

**- సోమవారం ఉదయం 6 గంటలకు ఇసుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలి**

**- ఒక మెట్రిక్ టన్ను ఇసుక ధర రూ.195**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం, సూర్య వాస్తవం :**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఉచిత ఇసుక విధానం అమలులో భాగంగా ఈనెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమం ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇసుక కమిటీ సమావేశం (డిస్టిక్ శాండ్ కమిటీ మీటింగ్)ను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం అమలు చేసేందుకోసం అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో రాయదుర్గం మండలం జుంజురాంపల్లి ఇసుక డిపోలో 58,160 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, డిపోలో ఇసుక పూర్తిగా అందుబాటులో ఉందా లేదా అనేది ఏజెన్సీ నుంచి టెకోవర్ చేసుకొని పంచనామా పూర్తి చేయాలన్నారు. కనేకల్ మండలం రచ్చుమర్రి వద్ద సీజ్ చేసిన ఇసుకను నిల్వ చేసిన ప్రాంతంలో 13,278 మెట్రిక్ టన్నుల ఇసుక సీజ్ అయి ఉందని, ఆ ఇసుకను భద్రతలో ఉంచాలని, ఇందుకోసం పోలీసులు, వీఆర్వోలను షిఫ్టులవారీగా నియమించాలని కనేకల్ తహసీల్దార్ ని ఆదేశించారు. జుంజురాంపల్లి డిపోలో మరియు రచ్చమరి వద్ద సీజ్ చేసిన ఇసుక నిల్వ ఉంచిన ప్రాంతంలో సిసి కెమెరాలు ఇసుక కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. రాయదుర్గం మండలం జుంజురాంపల్లి ఇసుక డిపోలో ఈనెల 8వ తేదీన సోమవారం ఉదయం 6 గంటలకు ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమం అమలులో భాగంగా ఇసుక పంపిణీ కోసం ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదన్నారు. ఆర్డీవోలు, తహసిల్దార్ కార్యాలయాలలో మెట్రిక్ టన్ను ఇసుక ధర, ఇతర వివరాలు ప్రజలకు తెలిసేలా బ్యానర్లు, పోస్టర్లను సిద్ధం చేయాలన్నారు. అన్ని వివరాలను జిల్లా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, డిడి మైన్స్ తో ఒక జాయింట్ అకౌంట్ ఏర్పాటు చేయాలని, బ్యాంక్ అకౌంట్ సిద్దం అయ్యాక క్యూఆర్ కోడ్ ను డిపోల వద్ద ఏర్పాటు చేయాలని, క్యూఆర్ కోడ్‌కి స్కాన్‌చేస్తే డబ్బులు జాయింట్ అకౌంట్‌కి వెళ్లడం జరుగుతుం దన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే క్యూఆర్ కోడ్ పనిచేస్తుందని, ఆ సమయంలో మాత్రమే ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. రవాణా చార్జీలకు సంబంధించి ట్రాక్టర్, 6 చక్రాలు, 10 చక్రాల వాహనాలకు ఎంత రవాణాచార్జీలు వసూలు చేయలనేది ప్రతిపాదించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఇసుక కమిటీ సమావేశానికి ఇరిగేషన్ ఎస్ఈ, డిటిసి, లీగల్ మెట్రాజీలను శాశ్వత ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించాలన్నారు.



**ఒక మెట్రిక్ టన్ను ఇసుక ధర రూ.195**

ఒక మెట్రిక్ టన్ను ఇసుక ధర 195 రూపాయలుగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా ఇసుక కమిటీ నిర్ణయించింది. ఇసుక రీచ్ నుంచి డిపో వరకు ఇసుకను తేవడం, లోడింగ్ చార్జీలు మరియు రాయల్టీ (సీనరేజ్) చార్జీలు మొత్తం కలిపి ఒక మెట్రిక్ టన్ను ఇసుక ధర 195 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇసుకను మాత్రం ఉచితంగా అందించడం జరుగుతుం దన్నారు. ఒక రోజుకి ఒకరికి 20 మెట్రిక్ టన్నుల ఇసుకను అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డుతోపాటు మొబైల్ నెంబర్, డెలివరీ అడ్రస్ తప్పనిసరిగా అందించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ గౌతమి శాలి, కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత, తదితరులు పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయం నుంచి సమావేశంలో మైన్స్ డిడి నాగయ్య, సెబ్ అడిషనల్ ఎస్పీ జి.రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, డీపీఓ ప్రభాకర్ రావు, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఇరిగేషన్ డిఈ రాజకుమార్, ఆర్టీవో సుధాకర్, రాయదుర్గం, కళ్యాణదుర్గం తహసిల్దార్లు చిట్టిబాబు, ఇందిరా రాణి, అసిస్టెంట్ జియాలజిస్ట్ రామకృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 53ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**-మోటారు సైకిల్ తో పాటు ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు**

**ఖాజీపేట సూర్య వాస్తవం:** టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కడప సబ్ కంట్రోల్ కు చెందిన ఆర్.ఎస్.ఐ పి. నరేష్ టీం శుక్రవారం రాత్రి పొద్దుటూరు రేంజ్ పరిధి లోని ఖాజీపేట ఫారెస్ట్ డివిజన్ నుంచి కుంబింగ్ చేపట్టారు వీరు శనివారం తెల్లవారుజామున నాగసానిపల్లి రేంజ్ లో పోతా భక్తుని భావి ప్రాంతం చేరుకునే సరికి కొందరు వ్యక్తులు మోటార్ సైకిల్ తో అనుమానాస్పదంగా కనిపించారు. వీరిని సమీపించే సరికి వీరు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్సు పోలీసులు ముగ్గురిని పట్టుకోగలిగారు. వీరిని విచారించగా కొన్ని ఎర్రచందనం దుంగలను కూలీల ద్వారా సేకరించామని, వాటిని రవాణా చేయడానికి సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. దుంగలు దాచి ఉంచిన ప్రదేశంలో చూడగా, అక్కడ 53ఎర్రచందనం దుంగలు కనిపించాయి. వీటిని స్వాధీనం చేసుకుని ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో కడప జిల్లా ఖాజీపేట మండలానికి చెందిన దాడిబోయిన గురుప్రసాద్ (37), మైదుకూరు మండలంకు చెందిన తమ్మిశెట్టి వెంకటేష్ (24), బత్తల శివ (25)లుగా గుర్తించారు. పారిపోయిన మరో ముగ్గురు కోసం గాలింపులు చేపట్టారు. అరెస్టయిన వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రచందనం దుంగల విలువ సుమారు రూ. 20లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.



# మహిమాన్వితుడు గూగూడు కుళ్ళాయి స్వామి

మతసామరస్యానికి ప్రతీక గూగూడు – నేటి నుండి గూగుడు కుళ్ళా య స్వామి బ్రహ్మోత్సవాలు



**నార్పల సూర్యవాస్తవం :** ప్రజల కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితుడు గూగూడు కూల్లాయ స్వామి. నార్పల మండల పరిధిలోని గూగూడు గ్రామంలో వెలసిన కుల్లాయస్వామి ,ఆంజనేయ స్వామి ప్రక్క ప్రక్కనే వుంటున్న జంట ఆలయాలు విశ్వమానవ శ్రేయస్సుకు ఔన్యత్యానికి సర్వ మత సౌభ్రాతృత్వ వానికి ప్రతీకగా నిలిచాయి.కులాల, మతాల పేరుతో వర్గకక్షలు పెంచుకొని అనునిత్యం కొట్టుకొనే వారికి ప్రతి ఏడాది ఇక్కడ జరిగే మొహరం పండగ సందర్భంగా జరిగే కుళ్లాయ స్వామి బ్రహ్మోత్సవాలు కనువిప్పుగా వెలుగొం దుతూ న్నాయి. హిందూ, ముస్లింలు కలిసి ఈ బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుపుకుం టారు. ఈ వేడుకలను తిలకించడానికి జిల్లా మారు మూల ప్రాంతాలనుండి కాక రాయలసీమ జిల్లాలతో పాటు, రాష్ట్రంలోని ఎక్కువ జిల్లాలనుంచి ,కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, గోవా ,మహారాష్ట్ర,తదితర ప్రాంతాల నుండి కూడా భక్తదాదులు వస్తుంటారు. గూగూడులో 12రోజులు జరిగే ఉత్సవాలు గూగూడు సర్వమత సామరస్యాన్ని చాటుతున్నాయి.నాటి గుహుని నివాస ప్రదేశమే నేటి గూగూడుగా ప్రసిద్ధి: పూర్వం గుహుడు అనే మునీశ్వరుడు ఇక్కడ ఒక ఆశ్రమాన్ని నెలకొల్పాడు. అసమయంలో శ్రీరామ చంద్రుడు సీత లక్ష్మణ సమేతుడై అరణ్యవాసం చేసేందుకు ఈ ఆశ్రమ మార్గం గుండా వెళుతూన్న వారిని గూహుని ఆశ్ర మాన్ని సందర్శించి అతని ఆతిథ్యం స్వీకరించాలని కోరాడు.ఐతే రామ లక్ష్మణులు తమ వనవాసం పూర్తయ్యాక తిరిగి అయోధ్యకు వెల్లేసమయంలో వస్తామని చెప్పి బయలుదేరి వెళ్ళారు. వనవాస కాలం ముగిసి రామరావణ యుద్ధం పూర్తైన శ్రీరాముని జాడ కనిపించలేదు.దీంతో దశరథా నందనునీ రాకకోసం మరికొంత కాలం ఎదురు చూపులు చూచాడు.దీంతో తన ఆశ్రమం సమీపంలోని నేటి కుర్లగుట్ట పైకి ఎక్కి శ్రీరామ చంద్రుని రాకకోసం మరికొంతకాలం వేచి చూచినా ప్రయోజనం లేకపోవడంతో ఆశ్రమ ముందు భాగంలో అగ్నిగుండం ఏర్పాటు చేసుకొని ఆత్మహుతుకి సిద్ధపడ్డాడు.అయోధ్యకు తిరుగు ముఖం పట్టిన జానకి రాముడు తన దివ్య దృష్టితో విషయం గ్రహించి తమ రాకను గుహూనికి చేరవేసేందుకు తనను అమితంగా నమ్మిన రామ బంటు హనుమంతునితో కబురు పంపాడు.వాయు నందనుడు వాయు వేగంతో వచ్చి శ్రీరాముని రాకను గుహుడికి తెలియజేశాడు.దీంతో గుహుడు తన అగ్నిగుండం ప్రవేశం ప్రవేశం మానుకున్న మరు క్షణం లోనే శ్రీరామ చంద్రుడు గుహుని ఆశ్రమానికి వచ్చాడు.అనంతరం రాముడు సీత ,లక్ష్మణుడు, సుగ్రీవ,వానరులు,వెళ్లి పోగా హనుమంతుడు ఇక్కడే నిలిచి పోయాడని, ఆ హనుమంతుడే గూగూడు లోని నేటి ఆంజనేయ స్వామి దేవాలయంలో వెలిశారని ఇక్కడి స్థల పురాణాన్ని బట్టి తెలుస్తోంది. కుళ్ళయస్వామి బ్రహ్మోత్సవాలు.: మతసామర స్యానికి ప్రత్యేక విరాజిల్లుతున్న గుగుడు గ్రామంలోని కుల్లాయి స్వామి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు



జులై నెల 7 నుండి వైభవంగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిని సాకేతపురం శోభారాణి తెలిపారు. మొహరం వేడుకల్లో భాగంగా జులై 7 గుగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రథమ దర్శనంతో రాత్రి 9 గంటలకు శ్రీకారం చుడుతామ న్నారు. 8న స్వామివారి నిత్య పూజ నివేదన 9న స్వామి వారి ఆలయం ముందు అగ్నిగుండం ఏర్పాటు పదేన స్వామివారిని నిలుపుట 11న స్వామివారి నిత్య పూజ నివేదన 12న స్వామివారి ఐదవ సరిగేత్తు, 13న స్వామివారి నిత్య పూజ నివేదన ,14న శ్రీ స్వామివారి ఏడవ చిన్న సరిగతు రాత్రికి దేవుని మేరవని, 15న శ్రీ స్వామివారి నిత్య పూజ నివేదన విడుదినము, 16న శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవం పెద్ద సరిగద్దు రాత్రికి దేవుని మేరవని అగ్నిగుండప్రవేశము,17నబుధవారం శ్రీ స్వామివారి అగ్నిగుండ ప్రవేశం సాయంత్రం నాలుగు గంటలకు జలదిగి పోవుట, 19న శ్రీ స్వామివారి చివరి దర్శనం ఉత్సవాల ముగుస్తాయన్నారు.

# హైవే బ్రిడ్జినే నిర్మించండి

8 కోట్ల రూపాయలు భూమి పాలు చేయకండి

వైన్యమాల రైతులు ఆందోళన



**వీరబల్లి సూర్య వాస్తవం :** పుల్లగూర గండి సమీపంలో 8 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు ప్రారంభించారు ప్రారంభించినప్పుడు కాంట్రాక్టర్ పైపుల బ్రిడ్జి నిర్మిస్తుంటే పైపుల బ్రిడ్జి నిర్మిస్తే పొలాలకు మరియు గ్రామాలకు ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు హైవే బ్రిడ్జి నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని రైతులు గత మూడు రోజుల నుండి ఆందోళనకు దిగారు ఈ సందర్భంగా కాంట్రాక్టర్ రైతులతో మాట్లాడుతూ టెండర్ లో పాడిన ప్రకారమే మేము పనులు చేస్తామని హైవే బ్రిడ్జి వేయాలంటే నిధులు తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు అనంతరం డిఈ మాట్లాడుతూ సోమవారం వరకు ఎలాంటి గొడవలు చేయవద్దని రైతులకు చెప్పారు సోమవారం తర్వాత పై స్థాయి అధికారులు అడిగి చెబుతాను అన్నారు

# యంత్రాల సాయంతో పక్కిలేరు కాలువపై ఉన్న కట్టడాలు తొలగింపు



**ఖాజీపేట సూర్యవాస్తవం :** మండల కేంద్రమైన ఖాజీపేటలోని వక్కిలేరు కాలవపై ఉన్నటువంటి కట్టడాలను శనివారం రోజున సంబంధిత అధికారులు తొలగించారు కే.సుంకేసుల పంట పొలాలకు వెళ్లే కాలువ పూడిక తీత తీసేందుకు అడ్డగా ఉన్న రూము గోడలను యంత్రాల సాయంతో వాటిని తొలగించి కంపచెట్లతో పాటు ఇతర మలినాలను శుభ్రపరిచారు త్వరితగతిన కాలువ పనులు పూర్తిచేసి పంట పొలాలకు నీరు అందించాలని సంబంధిత అధికారులను రైతులు కోరుతున్నారు

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఆర్జేడి రాఘవరెడ్డి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి – విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగిన ఆర్జెడి



**దువ్వూరు, సూర్య వాస్తవం:** స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆర్జెడి రాఘవరెడ్డి ఆకస్మికంగాతనిఖీచేశారు.శనివారంమండల కేంద్ర మైన దువ్వూరు సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆర్ జె డి రాఘవరెడ్డి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, వాటర్ ప్లాంట్ గదిని ,మరుగుదొడ్లను, పాఠశాలను చుట్టుపక్కల ప్రదేశంల పరిశీలించారు. అన్ని క్లాస్ లో చదువుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి పలు ప్రశ్నలు వేశారు. టీచర్లు ఎలా చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. అలాగే భోజ నం ఎలా పెడుతున్నారు విద్యార్థినిలకు ప్రభుత్వం అందించే బూట్లు, పుస్తకాలు, ఇతర సదుపాయాలను ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అన ంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పాఠశాలలో పరిశుభ్రంగా ఉంచు కోవాలని మీకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి, ఎం ఆర్ సి ఖదీర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# వైయస్ జగన్ రెడ్డిని కలిసిన వైసీపీ నేత చంద్ర ఓబులరెడ్డి

**దువ్వూరు, సూర్యవాస్తవం:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివైయస్‌జగన్మోహన్‌రెడ్డినిదువ్వూరుమండలవైసీపీ నాయ కులు యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డికలిశారు. విజయవాడలోని వైయస్ జగన్మోహన్‌రెడ్డిక్యాంప్‌ఆఫీస్‌నందుమాజీముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులువైయస్‌జగన్మోహన్‌రెడ్డిని కలిసారు.ఎవరు అధైర్య పడవద్దు మనకు మంచి రోజులు వస్తాయి అని ఆయన సూచించినట్లు తెలిపారు.



# ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యంపై పీడీకి ఫిర్యాదు

గుంతకల్లు మండలం నాగసముద్రం అంగన్వాడీ ఆయాకు పదోన్నతి ఇవ్వకుండా వేధిస్తున్న అధికారులు

ఆయాకు న్యాయం చేయాలంటూ పీడీని కోరిన ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి

**అనంతపురం సూర్యవాస్తవం :** గుత్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారుల తీరుపై ఆ శాఖ పీడీ డాక్టర్ శ్రీదేవికి ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ఈ మేరకు ఐసీడీఎస్ పీడీని శనివారం కలసి ఆమెకు ఫిర్యాదు చేశారు. గుంతకల్లు మండలం నాగసముద్రంలో పని చేసే అంగన్వాదీ టీచర్ నవంబర్ లో రిటైర్డ్ కాగా, అదే కేంద్రంలో పని చేసే ఆయా చిన్న లాలెమ్మకు టీచర్ గా పదోన్నతి ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే గుత్తి ప్రాజెక్టు అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుండడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నా యన్నారు. చివరకు రాజకీయ నేతలు కూడా జోక్యం చేసుకొని అర్హురాలికి అన్యాయం చేసే పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. దీనికంతటికీ కారణం



గుత్తి ప్రాజెక్టు అధికారులేనని ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ఆయాకు న్యాయం చేయకపోతే ఆం దోళనకు దిగుతామని హరి తెలిపారు. ఈ అంశంపై పీడీ శ్రీదేవి స్పందిస్తూ.. విచారణ చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పీడీని కలిసిన వారిలో ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ ప్రతి నిధులు దాసరి రామంజనేయులు, సుంకన్న, హొన్నూరప్ప, ఓబులేసు, ఆదినారాయణ ఉన్నారు.



# జాతీయ కీటక జనిత వ్యాధులపై నియంత్రణ

**ఖాజీపేట సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధి లో శనివారం రోజున , ఖాజీపేట సచివాలయం పరిధిలో సుంకేసుల ఇంటిగ్రటెడ్ హాస్టల్ వెల్ఫేర్ క్యాంప్స్ కస్తూరి బాయ్ గర్ల్స్ కాలేజీ, స్కూల్ సెంటర్, డెంగు మాసోత్సవాలు ఫ్రైడే డ్రై డే నిర్వహించడం జరిగినది, జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ ఎస్. అయేషా సుల్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అయేషా సుల్తానా మాట్లాడుతూ అంటువ్యాధులు,వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్ర త, దోమలార్వా నియంత్రణ, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చి కెన్ గున్యా , మెదడువాపు, పచ్చ జ్వరము మొదలగు జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.,ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు మరియూ ఇంటి బయట డ్రైనేజీ కాలువలు పరిశుభ్రము గా పెట్టుకోవాలని, నీరు నిల్వ లేకుండా ఎప్పటి కప్పుడు పారె విధముగా ఏర్పాటు చేసుకోవాలని, చెత్త చేదారాలను డ్రైనేజి కాలువల్లో వేయరాదనీ, మలేరియా ఆరోగ్య విద్యద్వారా ప్రజలకు తెలిపారు. వైద్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు హెల్త్ అసిటెంట్ , ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రై డే, కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే, దోమ లార్వా సర్వే చేసి లార్వా వున్న తొట్లు, స్లంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు, నీటి డ్రమ్ములు, బానలు , కుండలు, మొదలగు అన్ని శుభ్రం చేసుకోమని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని, ప్రతి నీటి తోట్లపై మూతలు ఉండేవిధంగా అమర్చుకోవాలని,ప్రజల కు చెప్పాలని మండల అభివృధి అధికారి ఎం. వి. రమణలి సార్ కోరారు. డ్రైనేజ్ లలో నీరు నిల్వ లేకుండా చూడమని చెప్పాలి దోమ లార్వా నియంత్ర ణ కు అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని సిబ్బందికి తెలిపారు. పరిసరాల పరిశుభ్ర తపట్ల ప్రజలను చై తన్య వంతులను చేయాలని ఆయన అన్నారు, ప్రజల భాగస్వామ్యం తోనే దోమల నియంత్రణ చేయగలమని,చలి జ్వరం, తల నొప్పి, ఒళ్ళు నొప్పులు వున్న వారికి రక్తపు పూతలు తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం, ప్రతి శనివారం పంపాలని తెలియ జేశారు. సీ జనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగాఉండాలని,వర్షాలుపడే సీసన్ మొదల యింది అని, ముఖ్యంగా ఈ నెల జులై 01 నుండి 30.వరకు డెంగు మాసోత్సవములు ఊరు ఊరు న, అన్ని గ్రామాలలో నిర్వహించి ప్రజలకు దోమల పట్ల అవగాహన కల్పించి, దోమలను నియంత్రించే విధానలను డెమోనిస్ట్రేషన్ అభిట్ పిచికారీ చేసి లార్వా సర్వే నిర్వహించడం చేసి దోమలు అభివృద్ధి అయ్యే కారణాలు చూపించాలని, ప్రజలను మనము ఎక్కువ చైతన్యవంతులను చేస్తే అంత తొందరగా, ప్రజల భాగ స్వామ్యంతో దోమల ఎదు గుదలను నియంత్రించ వచ్చు అని అధికారి వైద్య సిబ్బందిని ఆదేశించారు, ట్రా న్సమిషన్ సీసన్ ముఖ్యముగా జూన్ మాసము నుంచి నవంబర్ మాసము వరకు ఉంటుంది అని, వ్యక్కువగా వర్షాలు ఈ మాస ల్లోనే పడతాయని, వర్షపు నీరు ఎక్కడ పడితే అక్కడ ఎక్కువగా నిలువ ఉంటాయి కాబట్టి, దోమలు ఎక్కువగా అభివృద్ధి అయ్యే సమయం కావున , సిబ్బ ంది అందరూ, హెల్త్ అసిటెంట్ ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా వుండాలని,వైద్య సిబ్బందిని, లను ఆశా కా ర్య కర్త లను ఆదేశించడమైనది ఈ కార్యక్రమం లో పిఓపిఆర్డి టీ. వెంకటసుబ్బారెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, పంచాయతీ సెక్రటరీ. రమణారెడ్డి ఆదేశించారు. ఆడ అనాఫిలిస్ దోమ, ప్లాస్మోడియం పరాన్న జీవులు కలిగివున్న దోమ కుట్టినప్పుడు మలేరియా జ్వరం వస్తుంది అని, ఆడ క్యూలెక్స్ దోమ,ఉఖరేరియా బ్రాంకాఫ్టీ, మరియూ బ్రుజియా మలై, పరాన్న జీవులు కలిగివున్న దోమ కుట్టినప్పుడు, ఫైలేరియా జ్వరం బోధకాలు వ్యాధి, మరియూ మెదడు వాపు జ్వరంవస్తుంది అని, ఈ డీస్ ఈజిప్ట్ అనే ఇన్ఫెక్టెడ్ వైరస్ కలిగిన ఆడ దోమ కుట్టితే డెంగ్యూ, చికెన్ గునియా జ్వరం వస్తుంది అని, ప్రజలకు తెలియ చేశారు, ఈ కార్యక్రమం లో ప్రజలచేత దోమల నియంత్రణ కోసము ప్రజల కు అవగహన చేయించారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఎంపీడీఓ సార్ ఆదేశాలకు మేరకు సుంకేసుల లోబ్లీచింగ్ పిచకరి చేయడం జరిగింది స్థానిక వైధ్యాది కారిణి, డాక్టర్ ఎస్. అయేషా సుల్తానా , ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, యవ్వరికైనా, ఎటువంటి జ్వరం వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,ఖాజీపేట కు వచ్చి రక్త పరీక్షలు చేయించుకుని వ్యాది నిర్ధారణ అయితే వెంటనే, తగిన మందులు, ఉచితముగా ఇచ్చి, నయము చేయడం జరుగుతుంది అని, ప్రజలు యవ్వరూ అధర్యపడవద్దుఅని,ప్రజలుఅందరూకూడా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, తెలియచేసారు,ఈ కార్యక్రమం లో, ఆశ నోడల్ ఆఫీసర్ ఇ. అరుణకుమారి సూపర్ విసర్స్ శోభన్ బాబు , కృష్ణ ప్రియ , కే.జీ.బీ.వీ కాలేజీ లో విద్యార్థులు కు స్టాప్ గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ స్టెప్స్ గురించి తెలియజేయడం జరిగింది పరిసరాల పరిశుభ్రత వ్యక్తి గత పరిశుభ్రత తెలిపారు ప్రిన్సిపాల్. భార్గవి. కళావతి సిబ్బంది హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాబు ఆశ శ్రీమతి, దేవి , హెల్త్ అసిస్టెంట్స్, భాస్కర్ , ,ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, దేవి, విజయకుమారి, సరళ గ్రామ పెద్దలు, ప్రజలు ముఖ్యంగా మహిళలు పాల్గొనడం జరిగింది.

# ఏపీ మోడల్ స్కూలుకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయండి

## మంత్రికి వినతి పత్రం అందజేసిన ప్రిన్సిపల్



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్ శివశంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు

**లక్కిరెడ్డిపల్లె సూర్యవాస్తవం :** మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని శనివారం రవాణా, క్రీడల యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఏపీ మోడల్ స్కూల్లో 700 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి పాఠశాలకు వస్తున్నారని దూర ప్రాంతాలైన పందిళ్ళపల్లి, కోనంపేట, పాలెం గొల్లపల్లి,గాలివీడు మండలాల నుంచి విద్యార్థులకు పాఠశాలకు రావడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్సు సర్వీసును ఏర్పాటు చేస్తే విద్యార్థులు సకాలంలో పాఠశాలకు వస్తారని వినతిపత్రం లో మంత్రికి తెలియజేశారు. వెంటనే స్పందించిన మంత్రి వెంటనే రాయచోటి డిపో మేనేజర్ కు ఫోన్ చేసి త్వరలో లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్కుబస్సర్వీసులుఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ప్రిన్సిపాల్ నాగయ్య, ఉపాధ్యాయులు నిత్య శ్రీనివాసులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## తన కొడుకును ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయుడు




**శాంతిపురం సూర్య వాస్తవం :** శాంతిపురం మండలంలోని తుమ్మిసి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వెంకట్ తన కుమారుణ్ణి తన పక్కన గ్రామం అయిన తుమ్మిసి కొత్తూరులోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎం.ఎస్. చంద్ర శేఖర్,తుమిసి కొత్తూరు ప్రధానోపాధ్యాయులు ఉమాపతి ఉపాధ్యాయుణ్ణి అభినందించారు

# పులివెందులలో ఇలాంటి సంప్రదాయం మునుపెన్నడూ లేదు..

## చంద్రబాబు.. ఇక దాడులు ఆపండి – సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ ఫైర్



**కడప బ్యూరో సూర్య వాస్తవం :** పులివెందులలో దాడులు చేసుకునే సంప్రదాయం మునుపెన్నడూ లేదని చంద్రబాబు నాయుడు ఇక దాడులు ఆపాలని సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు. శుక్రవారం టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడిన వైసీపీ కార్యకర్త అజయ్ కుమార్ రెడ్డిని శనివారంరిమ్స్ఆస్పత్రిలోజగన్మోహన్రెడ్డి పరామర్శించారు. బాదితునికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం వైసీపీకి ఓటు వేశారని టీడీపీ శ్రేణులు వైసీపీ కార్యకర్తపై దాడులకు పాల్పడ్డారన్నారు. దాడులకు పాల్పడుతున్న ఇలాంటి వ్యవస్థను గాడిలో పెట్టాలని హెచ్చరించారు. గతంలో ఎన్నికల తర్వాత గ్రామాల్లో అందరూ కలిసి ఉండే పరిస్థితి ఉం డేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక చెడు సంప్రదాయానికితెరలేపారన్నారు. భయాందోళన వాతావరణం సృష్టిస్తున్నారని అది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామలను నెరవేర్చాలన్నారు. ఇంతవరకు విద్యార్థులకు స్కూల్ బాగ్స్ అందిం చలేదని, తల్లికి వందనం డబ్బులకోసం విద్యార్థుల తల్లులు ఎదురు చూస్తున్నరన్నారు. అలాగే నిరుద్యోగ మహిళలు, ప్రతి రైతుకు ఏడాదికి పెట్టుబడి కింద ఇవ్వాల్సిన 20 వేలుపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎంఎల్సీ సతీష్ రెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏకే మొహిద్దిన్ 4వ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం దివంగత ఏకే మొహిద్దిన్ 4వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ఏకే అలీ అక్బర్ (అలంకార్ స్టూడియో) సహకారంతో స్థానిక మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో ఉదయం టిఫిన్ కార్యక్రమం మరియు అమ్మ నాన్న మదర్ థెరిస్సా షబ్బీర్ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు.



# రేషన్ బియ్యం పంపిణీ విషయంలో అధికారుల పర్యవేక్షణా లోపం

## ప్రొద్దుటూరు రేషన్ బియ్యం అక్రమ రవాణాను కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** రేషన్ బియ్యం పంపిణీ విషయంలో అధికారుల పర్యవేక్షించడంలో విఫలమయ్యారని ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు కేంద్రంగా జరిగే అక్రమ రేషన్ రవాణాకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇటీవల అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి లో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ రేషన్ బియ్యం ప్రొద్దుటూరు కు చెందినవిగా అధికారులు ధృవీకరించారని, ఇకనైనా ప్రొద్దుటూరు లో జరిగే అక్రమ రేషన్ రవాణాకు అడ్డుకట్ట వేయాలని తహసీల్దార్ విద్యాసాగర్, సివిల్ సప్లై అధికారులకు ఆయన సూచించారు. ప్రొద్దుటూరు నుండి కర్నాటక కు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని, దళారీలు, మధ్యవర్తులు రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ వుంచి, మైదుకూరు గోదాములలో నిల్వ వుంచి మరీ ఈ బియ్యాన్ని నల్లబజారుకు తరలిస్తున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం కిలో రూపాయి బియ్యం అందిస్తుంటే, కొంతమంది అక్రమంగా ఈ బియ్యాన్ని అక్రమ మార్గాల్లో వారికి అందకుండా చేయడం సరైంది కాదన్నారు. అధికారులు కేవలం మామూల్ల మత్తు తోనే అడ్డుకట్ట వేయడం లేదని ఆరోపించారు. అధికారులు బ్లాక్ మార్కెటింగ్ ను ఆపకపోతే వేటు తప్పదన్నారు. ఈ విషయాన్ని నూతన కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు.

# కాలం మిగిల్చిన విషాదం

## అనారోగ్యంతో భర్త మృతి - అనాధలుగా మారిన భార్య పిల్లలు - దాతలు ఆదుకోవాలి



**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి ( సూర్య వాస్తవం) :** ఇప్పుడున్నసమాజంలో మధ్య తరగతి కుటుంబాలు బతకడంగగనంగా మారింది. అలాంటి పరిస్థితిలో ఓ .మహిళ దురదృష్టం కొద్ది కుటుంబాన్ని పోషి ంచే అత్త, భర్త మూడు నెలల వ్యవధిలోనే ఒకరి తర్వాత ఒకరు అనారోగ్యంతో చనిపోయారు . ఇద్దరు ఆడపిల్లల బాధ్యత ఆమె మీద ఉంది. బిడ్డల బాగోగులు చూసుకోవాల్సిన ఆ తల్లి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి లో ఉన్న ఆమెకు ప్రభుత్వం పరంగా ఏదైనా సహాయం అందుతుందేమోనని ఆ తల్లి దీనంగా ఎదురు చూస్తుంది.. వివరాల్లోకి వెళితే... కర్నూలు జిల్లా పత్తికొండలో స్థానికులు తెలిపిన వివరాల మేరకు శేఖర్, వాళ్ల అమ్మ ఇరువురు కలిసి స్థానికంగా హెూటల్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకు నేవారు. ముడు నెలల క్రితం తన తల్లి గుండె నొప్పి కారణంగా మరణించింది. తల్లి మీద బెంగతో కొడుకు శేఖర్ కూడా అనారోగ్యంతో మంచాన పడి చివరకు చికిత్స పొందుతూ మరణించాడు. శేఖర్ కు భార్య చైతన్య లక్ష్మి , ఇద్దరు కూతుర్లు సాయి నిహారిక (13) , అశ్విని(9)లు ఉన్నారు. ఇప్పుడుభార్యపిల్లలుఅనాధలుగా మారారు. మూడు నెలల వివదిలోనే నాయనమ్మ ఇప్పుడు నాన్న ఒకరి తర్వాతఒకరుచనిపోవడంతో చిన్నారులజీవితంఅతలాకుతలం అయిఒది. అయితే కుటుంబాన్ని పోషించే నాన్న , నాయనమ్మ లు ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో అతడి భార్యపిల్లలుఅనాధలుగా మిగిలిపోవడం అక్కడి స్థానికులను కంటతడి పెట్టిస్తోంది. **దాతలు ఆదుకోండి :** భగవంతుడు ఆమెకు పెద్ద శిక్ష విధించాడు కుటుంబాన్ని పోషించే భర్త ,అత్త చనిపోవడంతో పిల్లలకు ఎలాపోషించాలో ఆమెకు తెలియడం లేదు .పిల్లలను చదివించే స్థోమత ఆమెకు లేదు. వారిని చదివించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంతోపాటుప్రభత్వ పరంగా వారిని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే దాతలు ఎవరైనా ముందుకొచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని తల్లి కోరుకుంటుంది



## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు



**సిద్దవటం సూర్య వాస్తవం :** కడప జిల్లా నూతన కలెక్టర్ లోతేటి శివశంకర్ బాధ్యతలు స్వీకరించినందున ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర కమిటీ కడప జిల్లా కమిటీ నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి గౌరవప్రదంగా శాలువతో పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు వంగిపురం రెడ్డన్న, కడప జిల్లా అధ్యక్షులు చిన్న ఓబిగాన్ల ఓబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డమాను జయరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవర ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షురాలు మడూరు గంగాదేవి అలియాస్ కన్నేలూరు లక్ష్మి, జిల్లా కన్వీనర్ జిల్లెల్ల పుల్లయ్య, జిల్లా కార్యదర్శి బత్తల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా నది తీర ప్రాంతమును పరిశీలించిన అధికారులు

**సిద్దవటం సూర్య వాస్తవం :** సిద్ధవటం మండలం జ్యోతి గ్రామపంచాయతీ పెన్నా నది పరివాహక ప్రాంతాన్ని శనివారం మైనింగ్ ఇన్స్పెక్టర్ విమలమ్మలు శనివారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం జూలై, 8 తేదీ నుండి ఇసుక రవాణా జరుపుటకు డంపింగ్ ప్రదేశాలనుపరిశీలించామన్నారు. ఈకార్యక్రమంలోతహసిల్దారు మురాషావలి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ, వీఆర్వో శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎం.వి రమణ



**ఖాజీపేట సూర్యవాస్తవం :** మండల కేంద్రమైన ఖాజీపేట లోని ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎం.వి రమణ శనివారం రోజున అదనపు బాధ్యతలు తీసుకున్నారు జిల్లా పరిషత్ సీ.ఇ.ఓ ఆదేశాల మేరకు ఖాజీపేట ఎం.పీ.డీ.ఒ కార్యాలయంలో ఎం.పీ.డీ.ఒ గా విధులు నిర్వహిస్తున్న సుమిత్రమ్మ నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు అనంతరంవారిస్థానంలోఎం.పీ.డీ.ఒగా ఎం.వి రమణ బాధ్యతలు చేపట్టారు

## కడప జిల్లా కలెక్టర్ శివశంకర్‌ను సన్మానించిన కడప మాజీ డిప్యూటీ మేయర్అరిఫుల్లా



**కడప బ్యూరో సూర్యవాస్తవం :** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన శివశంకర్ ను అరిఫుల్లా ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అరిఫుల్లా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తారని అలాగే కడప నగరంలోని సమస్యలను ఆయన కలెక్టర్‌కు ఆయన వివరించారుగతటిడిపి ప్రభుత్వంలో తాను కడప మున్సిపల్ కార్పొరేషన్ కు డిప్యూటీ మేయర్‌గా వ్యవహరించి నగరంలోచేపట్టినఅభివృద్ధికార్యక్రమాలనుఆయనవివరించారు ఈ సందర్భంగాకలెక్టర్మాట్లాడుతూకడప మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న సమస్యలను తెలుసుకొనివాటిపరిష్కారానికితనవంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ అలవాటుతో మనుషుల జీవితాలు నిలువెల్లా కమెలిపోతున్నాయి



**అన్నమయ్య సూర్య వాస్తవం :** మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై స్థానిక మాసాపేట సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున స్వయం ఉపాధి కల్పన శిక్షణా సంస్థ(ఏస్ . టి ఈ. పి)మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సంయుక్తంగా ఒక సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జిల్లా సూపర్నెంట్ వాల్మీకి శ్రీనివాసులు , ఇన్స్పెక్టర్ శ్రీమతి హిమబిందు మరియు స్టెప్ మేనేజర్ వెంకట సుబ్బరాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డ్రగ్స్ ఏ రూపంలో తీసుకున్న మనుషుల జీవితాలు నిలువెల్లా కమిలిపోతాయన్నారు. యువత, బడి పిల్లలతో పాటు కోట్లాది పౌరులు వర్తమానాన్ని భవిష్యత్తును మాదకద్రవ్యాలు బుగ్గిపాలు చేస్తున్నాయని సమాచార సాంకేతిక యుగంలో డ్రగ్ మాఫియాను అరికట్టడం చాలా సులభమని అందుకు పౌర సమాజం సహకారం కావాలని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోజిల్లాసూపరిండెంట్మాట్లాడుతూ విద్యార్థుల దశలో హార్మోన్ల ప్రభావం వల్ల కొత్తదనం అలవర్చుకోవాలన్న కోరికతో సులభంగా మత్తుకు అలవాటు పడుతున్నారని అన్నారు. మంచి అలవాట్లు, ఉన్నత ఆశయాలను అలవర్చుకోవడం వల్ల మనలో సంతోషాలను కలిగించే హార్మోన్లు శ్రవిస్తాయని వీటివల్ల యువత అంత త్వరగా డ్రగ్స్ కు అలవాటు పడరని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాలకు లవాటు పడిన వారితోపాటు వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అతలాకుతలమవుతా యని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ శ్రీమతి హిమబిందు మాట్లాడుతూ స్త్రీలు డ్రగ్ అలవాటకు దూరంగా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో స్టెప్ మేనేజర్ వెంకట సుబ్బరాయుడు మాట్లాడుతూ సువిశాలమైన భారతదేశ జనాభాలో 50 శాతం పైబడిన యువత ఉన్నారని, వీరిపై మాదకద్రవ్యాల ప్రభావం నానాటికి పెరుగుతున్నాయన్నారు .ప్రతి వైపల్యంలోనూఒకఅవకాశం ఉంటుందని యువత నేర్చుకోవాలనిఅందుకుమాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శెట్టేం ఆంజనేయులు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు అవసరమైన చట్టాలు, వాటి అమలులో సింగపూర్ లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### నూతన జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య నేతలు

**కడప బ్యూరో సూర్యవాస్తవం :** కడప జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన లోతేటి శివశంకర్ ను గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కడప కలెక్టరేట్ లో నూతన జిల్లా కలెక్టర్ ను గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య నేతలు హర్ష, శివ ప్రసాద్ లతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో విద్యారంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటుకార్పొరేటువిద్యాసంస్థల్లోజీవోనెంబర్142అమలకుచర్యలు తీసుకోవాలని అవినీతి విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# దళిత,బడుగు బలహీన వర్గాల మార్గదర్శి బాబు జగజ్జీవన్ రావు వర్ధంతి



**కడప ప్రతినిధి (సూర్య వాస్తవం ) :** నేటితరం భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కడప మాజీ డిప్యూటీ మేయర్అరిఫుల్లా పేర్కొన్నారు.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నూతన కలెక్టర్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మహోన్నత వ్యక్తిని ఆయన కొనియాడారు కార్యక్రమంలో టిడిపి కడప పార్లమెంటు సెల్ అధ్యక్షుడు మల్లేష్, అబ్దుల్ ,కరీముల్లా తదితరులు పాల్గొన్నారు

**పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్**

**కడప ప్రతినిధి ( సూర్య వాస్తవం ) :** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా శనివారం ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో కడప నగరంలో బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు..ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్



రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,భారత తొలి ఉప ప్రధాని,సమసమాజ స్థాపనకు కృషి చేసిన కృషీవలుడుఅనివారు కొనియాడారు, రాజ్యాంగం అమలు కోసంచట్టసభల్లోపోరాటంచేశారని,బడుగు బలహీవర్గాలకు అభివృద్ధి కోసం రాజ్యాంగంలో కల్పించిన హక్కుల అమలుకోసం కృషి చేశారు.కుల రహిత సమాజం కోసం అహర్నిశలు పోరాటం కొనసాగించారు. బాబు జగ్జీవన్ రామ్ సామజిక, సంఘుసంస్కర్తలు కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి ,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌నిఆదర్శంగాతీసుకోవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు వేణు తదితరులు పాల్గోన్నారు.

## బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను నెల రోజుల్లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలి

- రుణాల మంజూరులో పూర్తి శాతం లక్ష్యాలు చేరుకోవాలి - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

- బ్యాంకర్లు పద్ధతి మార్చుకొని పని చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

- 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.18,992.35 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ



**అనంతపురం, సూర్య వాస్తవం:** వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను నెల రోజుల్లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరం లోని జిల్లా పరిషత్‌లో ఉన్న డి.పి.ఆర్.సి భవనంలో జిల్లా సంప్రదిం పుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. బ్యాంకర్లంతా లక్ష్యాలను చేరుకోవడం చాలా ముఖ్యమని, రైతులు, దళితులు, మహిళలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కలిగించామనేది ఆలోచించాలని, కొన్ని బ్యాంకులు ఒక్క రుణం కూడా మంజూరు చేయకపోవడం తగదన్నారు. బ్యాంకులకు లక్ష్యాలు ఉంటాయని, రుణాల మంజూరులో 100 శాతం లక్ష్యాలు చేరుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా కింద ప్రతి బ్యాంకు రెండు రుణాలను ఖచ్చితంగా మంజూరు చేయాలని, అన్ని బ్యాంకులు నెల రోజుల్లోగా కేటాయించిన రుణాలను మంజూరు చేయాలన్నారు. సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్క బ్యాంకుల బ్రాంచ్ లకు కూడా లబ్ధిదారుల దరఖాస్తులను పంపించాలని, డిక్కీ ఆధ్వర్యం లోఎస్సీ,ఎస్టీమహిళలకు రుణాలు వచ్చేలా చూడాలన్నారు. ముద్ర రుణాలకు సంబంధించి అన్ని బ్యాంకులు లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కౌలు రైతులకు అందించే సిసిఆర్సి కార్డులకు సంబంధించి రుణాల మంజూరులో అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందించాలన్నారు. ఫైనాన్షియల్ లిటరసీ సెక్టార్లు, ఇతర పథకాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్టాండప్ ఇండియా, విద్య రుణాలు, వ్యవసాయ సదుపాయాలు, స్వానిధి, రివర్స్ రుణాలు, ఎంప్లాయిమెంట్ జనరేషన్ రుణాలు, పీఎంఈజీపి, విశ్వకర్మ, హార్టికల్చర్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల కోసం రుణాల మంజూరు, తదితర అన్ని రకాల పథకాల కింద పూర్తి స్థాయిలో లక్ష్యాలను నెలరోజుల్లోగా చేరుకోవాలన్నారు. బ్యాంకర్లంతా రుణాల లక్ష్యాలను చేరుకునేందుకు పద్ధతి మార్చుకొని పని చేయాలని ఆదేశించారు. జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశానికి సంబంధించి సంవత్సరానికి సరిపడే ముందుగానే షెడ్యూల్ ని తయారు చేయాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఇందులో ప్రణాళిక ప్రకారం చర్చించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కమిటీలో చేయాల్సిన పనులు, చేరుకోవాల్సిన లక్ష్యాలపై బ్యాంకర్లంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రూడ్ సెట్ సంస్థ ద్వారా ఈ సంవత్సరం రెండు వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని, ఇందుకోసం ఎస్కే యూనివర్సిటీలో తరగతి గదులను ఉపయోగించుకొనేలా చూడాలన్నారు.

**2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.18,992.35 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ :** ఈ సందర్భంగా 2024 - 25 ఆర్థిక సంవత్సరానికిసంబంధించిజిల్లాలో రూ.18,992. 35 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందుకు సంబంధించి సెక్టార్ల వారీగా వార్షిక రుణ ప్రణాళికను బుక్లెట్ రూపంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం నర్సింగ్ రావు, లీడ్ జిల్లా అధికారి గిరిధర్, నాబార్డ్ ఏజీఎం అనూరాధ, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, మెప్మా పిడి విజయలక్ష్మి, హ్యాండ్లూమ్స్ ఏడి అప్పాజీ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జి.నాగరాజారావు, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ జిల్లా అధికారి మహేశ్వర్ రెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఫిరోజ్ ఖాన్, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, వివిధ బ్యాంక్‌సీఈఓలు,మేనేజర్లు,వివిధశాఖల అధికారులు, బ్యాంకర్లు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## పుల్లూరు సచివాలయం భవనంపై మాజీ ముఖ్యమంత్రి చిత్రపటం తొలగింపు

**ఖాజీపేట సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు సచివాలయం భవనంపైన మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాన్ని శనివారం రోజున పుట్టా యువసేన ఆధ్వర్యంలో తొలగించారు కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పుల్లూరు సచివాలయం భవనంపై ఉన్న మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగనన్ మోహన్ రెడ్డి చిత్ర పటాలను తొలగించి ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు చిత్ర పటాన్ని టిడిపి శ్రేణులు గ్రామ సచివాలయం లో అమర్చారు ఈ కార్యక్రమం లో ఇరగంరెడ్డి.ప్రసాద్ రెడ్డి నంద్యాల.సుబ్బయ్య యాదవ్ మిట్టా.హరి భాస్కర్ రెడ్డి కోట.శివరెడ్డి కోట.శ్రీను ఆవుల.శివ మీసాల.విశ్వేశ్వర రావు డాక్టర్ వర్ర.సత్యానందరావు పల్లె.గంగులయ్య పల్లె.గంగాధర్ పల్లె.గణేష్ కొరివి.శివశంకర్ కొరివి.సుబ్రహ్మణ్యం మీసాల.రవి శీలం.వినోద్ రాజుచెన్నయ్యబత్తల.నవీన్ తదితరులు పాల్గొన్నారు



## కడప జిల్లాకలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సయ్యద్ మొహిదీన్( ఖాదిరి సాహెబ్ )



**కడప సూర్య వాస్తవం:** కడప జిల్లా నూతన కలెక్టర్ గా లోతేటి శివశంకర్ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా జిల్లా విలేఖరులు , మొహియొద్దిన్ ఆయనను మర్యా దపూర్వకంగా కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సం దర్భంగా మోహిదీన్ జిల్లాలో ఉన్న విలేకరుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆయన తప్పకుండా న్యాయం చేస్తామన్నారు.

## కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను సత్కరించిన కుప్పాల



**సిద్దవటం సూర్యవాస్తవం :** కడప జిల్లా సర్వోన్నత అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన లోతేటి శివశంకర్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కన్వీనర్, టీడీపీ నాయకులు కుప్పాల వెంకటసుబ్బయ్య శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ను శాలువతో సత్కరించిశుభాకాంక్షలుతెలిపారు. సిద్దవటం మండలంలో ఉన్న పుణ్యక్షేత్రాలు గురించి మట్లి రాజులు పరిపాలించిన కోట విశిష్టతను గురించి కలెక్టర్ కు వివరించామన్నారు. అలాగే మండలంలోని పలు సమస్యలపై మరోసారి కలిసి లిఖితపూర్వకంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

## 53 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**ఖాజీపేట సూర్యవాస్తవం :** కడప జిల్లా ఖాజీపేట మండలం లోని ప్రొద్దుటూరు అటవీ ప్రాంతంలో శనివారం 53 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు, ఒక మోటారుసైకిల్,ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జ్, తిరుపతిజిల్లాఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ అధ్వర్యంలో కడప సబ్ కంట్రోల్ టీమ్ సభ్యులు ఘటనపై కేసు నమోదు చేశారు.

సూర్య వాస్తవం


# మామిడి తోటలో కత్తిరింపులపై రైతులకు అవగాహన కార్యక్రమం



– జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.మధుసూదన్ రెడ్డి

**ఐరాల సూర్యవాస్తవం:** ఐరాల మండలం ఎగువచవిటిపల్లి గ్రామము లోకనాథం నాయుడు మామిడి తోటలో కత్తిరింపులు చేపట్టే విధానంపైన జిల్లా ఉద్యాన అధికారి డి.మధుసూదన్ రెడ్డి రైతులకు అవ గాహన కల్పించారు. మామిడి కోతలు అయిపోయిన తోటల్లో గత సంవత్సరం కాపు రాని తోటల్లో కత్తిరింపులు చేపట్టాలని సరైన విధానం లో కత్తిరింపులు చేపట్టి నపుడే గత సంవత్సరం చీడపీడలని నివారిం చుకోవచ్చునని తెలిపారు.దీని ద్వారా మందుల పిచికారి 2 నుండి 3 స్ప్రేలు తగ్గించుకోవచ్చు. 1.గత సంవత్సరం వచ్చిన ఆధిక చిగుర్లు ఎండిన ,అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి .2.గాలివెలుతురుబాగాతగిలేలా(చెట్టు మొదలుపైన ఎండ పడేలా) కత్తిరింపులు చేపట్టాలి అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యానఅధికారిసాగరిక,రైతులులోకనాథం నాయుడు,మార్కొండ రెడ్డి,రఘుపతి నాయుడు ,జ్ఞానశేఖర్ నాయుడు, తదితర రైతులు పాల్గొన్నారు.

# అమ్మకు ఒక మొక్క" కార్యక్రమంలో మొక్కలు నాటిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు..

**గుత్తి ప్రతినిధి (సూర్యవాస్తవం):** పట్టణ శివారులో శనివారం ఆదర్శ రైతు ఇస్కాల గోపాలయ్య పొలంలో "అమ్మకు ఒక మొక్క" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుత్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గుత్తి ఆర్యవైశ్య దంపతులు పొలంలో ఐదు రకాలైన మామిడి, ఉసిరి, జామ, నల్ల నేరేడు, స్టార్ ఫ్రూట్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాకం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆదేశాల మేరకు అమ్మకు ఒక మొక్క కార్యక్రమం నిర్వహించారు .ఇందులో భాగంగానే ఆర్యవైశ్యులు దంపతులు అందరూ కలిసి 116 రకాల పండ్ల మొక్కలను నాటారు. అనంతరం ఈ మొక్కలు పెరిగి చెట్లుగా ఏర్పడిన నాడు చెట్ల మొక్క దనంతో వాతావరణ పరిస్థితులు సకాలంలో వర్షాలు కురుస్తాయని. భావితరాల యువతకు ప్రకృతి యొక్క గొప్పతనం తెలుస్తుందని, ప్రజలకు మంచి వాతావరణం అందించాలని సకాలంలో వర్షాలు కురవాలని దేశంలోఅందరూసుభిక్షంగా ఉండాలని ప్రధాని మోడీ ఆదేశాను సారం ఈ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం



అధ్యక్షుడు మాకం శ్రీకాంత్, ఆదర్శ రైతు ఇస్కాల గోపాలయ్య,కలుగొట్ల కిషోర్, ఎక్కాల మంజునాథ్, సుదర్శన్,ఆర్. పి. లక్ష్మినారాయణ, కాసుల అశోక్, అర్ పి.హరి, కాసుల ప్రసాద్, మాకం రంగనాధ్, నూకల వేణుగోపాల్, వారణాసి రజిని, డిష్ సత్య, సామాజిక కార్యకర్త గుత్తి కోట విజయభాస్కర్, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, ఆర్య వైశ్య మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్. యం. చంద్రశేఖర్

**కడప సూర్య వాస్తవం :** సీజనల్ వ్యాధుల నుండి ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యం. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. కడప నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆదేశాలతో శానిటేషన్ పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు.వర్షాకాలం రావడంతో నివసించే ప్రాంతాలలో శుభ్రంగాఉంచుకోవాలనివర్షంనీరునిల్వ ఉండకుండా చూడాలని నిల్వ ఉన్న నీళ్లలో దోమలు ఉత్పత్తి అయి విష జ్వరాలు ప్రబులుతా యని అలా విష జ్వరాలు రాకుండా ఉండాలంటే పరిసరాలు శుభ్రం చేసుకోవాలని అన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా ఉండటానికి రాత్రి పూట, పగలు, ఫాగింగ్ చేస్తున్నామని నీళ్లునిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేస్తున్నామని తెలిపారు. వీటితో



పాటు నగరంలోని హెూటల్స్ చికెన్ షాపులు, మటన్ షాపులు, విజిట్ చేస్తున్నామని తెలిపారు. నగరంలో ఎప్పటికప్పుడు నిల్వ ఉన్న చెత్తను సేకరించి బయటకు తీసుకెళుతున్నామని తెలిపారు. చెత్త నిల్వ ఉన్న చోట చెత్తను సేకరించి నప్పుడు ఆ ప్రాంతంలో బ్లీచింగ్ కంపల్సరీ చల్లుతున్నామని తెలిపారు. అలాగే ఎప్పటికప్పుడు కాలువలోని వ్యర్థాలను తీసి నీరు నిల్వ ఉండకుండా నీళ్లు పారే విధంగా చేస్తున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ కు ఫిర్యాదు అందిన వెంటనే త్వరగతిన సమస్య సాలోచేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా నగరంలోని 50 డివిజన్లో లలో 202 స్లం ఏరియాలను గుర్తించి ఆ ఏరియాలలో గ్యాంగ్ వర్క్ విడుదల వారీగా చేస్తున్నామని తెలిపారు. కనెక్షన్లోఉన్న ఇండ్ల వద్ద నీళ్లు నిలబడి ఉన్నట్లయితే వాటిని తొలగించి బ్లీచింగ్ చల్లుతున్నామని తెలిపారు. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి విష జ్వరాల బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితం జీవించాలని నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం పునః ప్రారంభించాలి

గుంతకల్లులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌కు వినతి పత్రం – ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరి రమేష్ డిమాండ్

**గుంతకల్ ప్రతినిధి ( సూర్య వాస్తవం):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినతి పత్రం కళాశాల ప్రిన్సిపాల్ సాలాభాయ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరి పరమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి పేద, మధ్యతరగతి వెనకబడినటువంటి విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వందలాది మంది విద్యార్థులు వస్తున్నారు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చేటువంటి విద్యార్థులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కళాశాలలోనే ఉంటున్నారు కళాశాలకు వచ్చే సందర్భంలో ఇంటి వద్ద నుంచి విద్యార్థులు ఉదయం వచ్చినప్పటి నుంచి సాయంత్రం వరకు ఆకలితో కడుపు



కాల్చుకొని విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని పునః ప్రారంభించాలని అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు నెలరోజుల గడుస్తున్న ఇప్పుడు దాకా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందలేదు జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తూ అదేవిధంగా గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు త్రాగడానికి కనీసం మంచినీళ్లు సదుపాయం కూడా లేని దౌర్భాగ్యమైన పరిస్థితిలో జూనియర్ కళాశాల పరిస్థితి నెలకొని ఉంది విద్యార్థులకు విద్యార్థినిలకు ప్రత్యేక మరుగుదొడ్లు, మూత్రపు శాల లు సదుపాయం విద్యార్థినిలకు వెయిటింగ్ హాలు లైబ్రరీని ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ పట్టణ నాయకులు కిషోర్, సమీర్, జయరాం,చందు,సన్నీ,జాకీర్ ఇర్ఫాన్, కుల్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి



**కడప బ్యూరో సూర్య వాస్తవం :** కడప జిల్లా వ్యాప్తంగా అనుమతి లేకుండా నడుస్తున్న చైతన్య నారాయణ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మున్నీర్ ఖాన్ కు భారత విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి, సహాయ కార్యదర్శి శేఖర్ లు మాట్లాడుతూ జిల్లాలోకార్పొరేట్ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తున్నాయన్నారు. పాఠశాలలోనే పాఠ్య పుస్తకాల అమ్ముతూ అక్రమంగా వేల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. టెస్టు బుక్స్, యూనిఫాం, సైనిక్, వంటి పేర్లతో ఇష్టం వచ్చినట్లు వేల రూపాయలకు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనను పాటించకుండా అక్రమంగా నడుపుతున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కడప నగరం, బద్వేల్, పోరుమామిళ్ల, మైదుకూరు, ప్రొద్దుటూరు అదే విదంగా జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రు లను మోసం చేస్తున్నారన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు నుండి డబ్బులను దోచుకునే ముఖ్య ఉద్దేశంగా కార్పొరేట్ విద్యసంస్థలు ఉన్నాయన్నారు. ఇలాగే ఉంటే భవిష్యత్ లో విద్యార్థులు విద్యకు దూరం అయే విదంగా ఉందన్నారు. కాబట్టి అలాంటి విద్యా సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐఆధ్వర్యంలోపెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# అపోహలు నమ్మకండి అభివృద్ధి చేసి చూపిస్తాం



**పామిడి సూర్యవాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరుజయరాం తనయుడు యువనాయకుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 18వ వార్డు నెహ్రూ కాలనీ నందు వార్డుఇంచార్జ్ నల్లబోతుల శీనా వార్డులో పర్యటించి వార్డు ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ వార్డులో ఎక్కువగా డ్రైనేజీ సమస్య ఉందని వార్డు ఇంచార్జ్ కి విన్నవించగా వార్డు ఇంచార్జ్ మాట్లాడుతూ పామిడి పట్టణంలో ఉన్నటువంటి కాలనీలు దుర్వాసన వెదజల్లుతుందన్న. త్వరలో శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే జయరాంతో చర్చించిన తర్వాత పామిడి పట్టణాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి తీరుతాము కొంతమంది ఊహలకు తరలింపడానికి అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ కన్వీనర్ బొమ్మ మోహన్, కుమార్,బూత్ కన్వీనర్లు రామాంజినేయులు ,చిరంజీవి మరియు బీజేపీ మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు..



కడప సూర్య వాస్తవం : కడప నగరంలోని శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య ఆయన సతీమణి సి.కస్తూరి బాయి...

# వినియోగదారులకు ఇసుక లభ్యతపై పారదర్శకంగా చర్యలు తీసుకోవాలి

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ - అక్రమ ఇసుక తవ్వకాలు రవాణాను నిరోధించడానికి పటిష్ట చర్యలు చేపట్టండి

త్వరలో సమగ్ర ఇసుక విధానం 2024 కు ప్రభుత్వం రూపకల్పన చేస్తుంది - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

**అన్నమయ్య సూర్య వాస్తవం :** జిల్లాలోని వినియోగదారులకు ఇసుక లభ్యతపై ఎలాంటి సమస్యలు లేకుండా మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడలోని సీఎస్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరజ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో ఇసుక విధానం అమలుపై సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఇసుక పాలసీ మరియు ప్రస్తుత ఇసుక కార్యకలాపాల స్థితిగతులను ముఖ్యమంత్రి సమీక్షించడం జరిగిందన్నారు. గతంలో అప్‌గ్రేడ్ చేసిన కొత్త ఇసుక విధానం 2021 అమలుకు సంబంధించికొన్నిముఖ్యమైనసమస్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి దృష్టికి వచ్చిందని, లక్ష్యాలను చేరుకోవడానికి కొత్త విధానాన్ని రూపొందించాలని సూచించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ?గౌ.సుప్రీం కోర్టు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అనుస రించి... ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణ ప్రభా వాన్ని తగ్గించడానికి అన్ని పర్యావరణ నిబంధనలు పాటించాలని మరియు సరసమైన ధరలకు ఇసుకను ఏడాది పొడవునా వినియోగదారులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించి నట్లు పేర్కొన్నారు. ఇందు కొరకు జిల్లాలలో సమర్థవంతమైన విజిలెన్స్ మరియు మానిటరింగ్ మెకానిజం ద్వారా అక్రమ ఇసుక తవ్వకాలను, రవాణానునిరోధించాలన్నారు.?ఇసుక కార్యకలాపాలపై పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని అలాగే ఇసుక అసలు వెలికితీత పరిమాణాన్ని ధృవీకరించే మెకానిజం కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. త్వరలో సమగ్ర ఇసుక విధానం-2024 రూపొందించబడే వరకు వినియోగదారులకు ఇసుక లభ్యత ఉండేలా సంబంధితఅధికారులతో ఒకమధ్యంతరయంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ పేర్కొన్నారు. అనంతరం పలు అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరంజాయింట్‌కలెక్టర్అధికారులతో మాట్లాడుతూ ఇసుక పాలసీ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం సూచించినమార్గదర్శకాలనుక్షేత్రస్థాయిలో పటిష్టంగాఅమలుచేయాలన్నారు. జిల్లాలో ఉన్న ఇసుక రీచులు, డిపోలలో ఉన్న ఇసుక లభ్యత, ఇసుక రేటుతదితరాలపైసమగ్రనివేదికను రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీలో అనుసరించే విధి విధానాలను ప్రజలకు అవగాహన కలిగించేలా చర్యలు తీసు కోవాలని జెసి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ సత్యనారాయణరావు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి

తల్లి పేరుతో మొక్కలు నాటిన ఎమ్మెల్యేలు ఆర్.మాధవిరెడ్డి, పుత్తా కృష్ణచైతన్యరెడ్డి



**కడప బ్యూరో (సూర్య వాస్తవం):** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ తల్లిపేరు మీద ఒక మొక్కను నాటాలని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిలు పిలుపునిచ్చారు. దేశప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు కడప నగరపాలక సంస్థ నిర్వహించిన తల్లిపేరుతో మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు కడప సబ్ జైల్ సమీపంలోని క్లీన్ కడప వనంలో కడప జిల్లా టీడీపీఅధ్యక్షులు,పాలిట్‌బ్యూరోసభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డివారి తల్లి హేమలత పేరుమీద, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి వారితల్లి లక్ష్మి పేరుమీద, కమలాపురం శాసన సభ్యులు పుత్తా చైతన్యరెడ్డివారి తల్లి సరళమ్మ పేరు మీద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. వర్షాలు కురవాలన్నా, పంటలు బాగా పండాలన్నా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటిని వాటిని వృక్షాలు అయ్యేంత వరకు పరిరక్షించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ కమిషనర్ జి.సూర్య సాయిచంద్ ప్రవీణ్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డిలు, టిడిపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థులచే స్కాలర్షిప్ బహూకరణ



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక కొర్రపాడు రోడ్డు లోని శ్రీ రమణ మహర్షి ప్రాథమిక మరియు ఉన్నతపాఠశాలలో 1985 -86 బ్యాచ్ ఎస్.ఎస్.సి విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరుమండలవిద్యాశాఖఅధికారులు సావిత్రమ్మ, శోభా రాణి, సంస్కృతి స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు ఒంటెరు శ్రీని వాసులరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి మార్చ్ 23 మరియు మార్చ్ 24 సంవత్సరములో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున 20వేల అంద జేశారు. ప్రాథమిక మరియు ఉన్నత పాఠశా లకు 40 వేలు విలువచేసే ఆటసామాగ్రి మైక్ సెట్, సైన్స్ సామాగ్రి, లైబ్రరీ బుక్స్ అందజేశారు. ఒంటెరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆశయంతో చదవాలని ఆకర్షణకు లోను కాకూడదని తెలిపారు .1985- 86 బ్యాచ్ విద్యార్థి చాపాడు ఎంఈఓ 2 వంశీకృష్ణ మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు గత 13 సంవత్సరాలుగా సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఎంఈఓ సావిత్రమ్మ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలకు సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. ఎంఈఓ శోభారాణి మాట్లాడుతూ ఎయిడెడ్ స్కూల్స్‌లో ఈ కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ పాఠశాలల అధ్యక్షులు ఎన్. వెంకట రమణ, ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్, ఎస్. సుబ్రహ్మణ్యం, పూర్వ విద్యార్థి ప్రభ మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాను కలసిన జాప్ నాయకులు

– జాప్ నాయకులు రాజ నరేష్ కుమార్ యాదవ్



**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి (సూర్యవాస్తవం ) :** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రాజా నరేష్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం సునీల్ కుమార్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బి. సుధాకర్ జిల్లా కలెక్టరును కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనేకమంది జర్నలిస్టులో తమ పిల్లలను చదివించుకోవడానికి అనేక వ్యయ ప్రయాసలు పడుతున్నారని. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు భరోసాగా వారి పిల్లలు చదువుతున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూళ్లలో ఫీజు 60 శాతం రాయితీ కల్పించాలనీ గత ప్రభుత్వ వైఖరి వల్ల అనేక మంది జర్నలిస్టులు తమ అక్రిడేషన్ హక్కు కోల్పోయారు. జిల్లాలో దాదాపు 70 శాతం మంది అర్హత కలిగిన జర్నలిస్టులు అక్రెడిటేషన్ గత ప్రభుత్వం వైఖరి, నిరంకుశ విధానం వల్ల కోల్పోయారు. అటువంటి జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకొని అక్రిడేషన్ ప్రామాణికం కాకుండా, వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలు చదువుతున్న స్కూల్లో 60 శాతం రాయితీ కల్పించేలా, ప్రతి స్కూల్‌కి జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా సర్క్యులర్ జారీ చేయవలసిందిగా కోరరు.అలాగే గత ప్రభుత్వం చేపట్టిన జర్నలిస్టు హౌసింగ్ కు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు జర్నలిస్టులకు లబ్దిచేకూర్చలేదు , జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఆపేల చర్యలు తీసుకోవాలని కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా దృష్టికి తీసుకెళ్లమని తెలిపారు

# ఎరువులు, పురుగు మందులు షాపులలో తూ తూ మంత్రంగా తనిఖీలు



**రైల్వే కోడూరు (సూర్యవాస్తవం) :** రైల్వే కోడూరు పట్టణంలో శనివారం కర్నూలు నుండి వచ్చిన ఎరువుల తనిఖీ అధికారులు కేవలం తూతూ మంత్రంగా తనిఖీలు చేసి తుర్రు మని వెళ్ళిపోయారని మండలంలోని రైతులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గుర్తింపు లేని ఎరువుల అంగళ్ళు, పురుగుమందుల అంగళ్లు ఎన్నో ఉన్న అయితే కేవలం అందుబాటులో ఉన్న ఒక దుకాణాన్ని మాత్రమే తూ తూ మంత్రంగా తనిఖీ చేసి వెళ్లిపోయారని మండలంలో జోరుగా ప్రచారం సాగుతుంది. ఎంతోకాలంగా రైల్వేకోడూరు పట్టణంలో నకిలీ మందులు నకిలీ మందులు అమ్మే దుకాణాలు ఎన్నో ఉన్న వాడిని పట్టించుకోకుండా పూర్తిగా పైపైన తనిఖీలు చేసినట్టు చిన్న ఫోటోలు మీడియాకు పంపి వారు వెళ్లిపోయారని తెలిసింది. ఏది ఏమైనప్పటికీ రైతే రాజుగా కొనసాగాలంటే నకిలీ మందులు నకిలీ ఎరువులు అరికట్టాల్సిన అవసరం ఎంతో ఉందని రైతులు కోరుతున్నారు.

# ఆర్టీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** స్థానిక రవాణాశాఖ కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనరవాణాశాఖలో జరుగుతున్న పనులు వాహనాల ట్రాన్స్ ఫర్స్, లైసెన్స్లు, తదితర వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి పనులపై వచ్చిన అర్జీదారులను అధికారులు ఎవరైనా డబ్బు అడుగుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని పనులపై ఆర్టీఓ, ఎంవిఐ అధికారులతో కలసి పర్యవేక్షించారు.

# అమ్మకు గుర్తుగా ఒక చెట్టు నాటాలి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** బిజెపి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర ఆధ్వర్యంలో శనివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని మున్సిపల్ పార్కులో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరూఅమ్మకుగుర్తుగాఒక చెట్టు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీకన్వీనర్‌గొర్రె శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి సి.వి. జయలక్ష్మి, విహెచ్పి జిల్లా అధ్యక్షులు చిత్రాల నాగార్జున, పట్టణ అధ్యక్షురాలు నలదిన్నె కుమారి,ఓబిసిమోర్చాఅధ్యక్షులు చెన్నా మోహన్, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, ఉపాధ్యక్షులు శివ నాగిరెడ్డి, శివకుమార్ యాదవ్, కార్యదర్శి శ్రీ శ్రీ, చిన్న, తోటమ్‌శెట్టిశీను,దస్తగిరి,శివశక్తిపుల్లారెడ్డి కోట వెంకట సుబ్రహ్మణ్యం, శశిధర్ రాజు,అఖిలఇంకామరి కొందరు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

